

పత్తిపైనే ఆశలు



ఈ ఏడాది వానాకాలంలో రైతులు పత్తి పంటపైనే ఆశలు పెట్టుకున్నా రు. నెల ప్రారంభం నుంచి అడపాదడపా కురిసిన వర్షాలకు దుక్కులు చేసి రైతులు పత్తి విత్తనాలు పెట్టారు. కాగా భారీ వర్షం మొదట్లో కురువక పోవడంతో విత్తనాలు పూర్తి స్థాయిలో మొలకెత్తలేదు.

- ఇప్పటికే 2.70 లక్షల ఎకరాల్లో సాగు
- లోటు వర్షాపాతంతో పూర్తి స్థాయిలో మొలకెత్తని విత్తనాలు
- ఆందోళనలో అన్నదాతలు

కాగజ్‌నగర్ టౌన్, జూన్ 30: వాతవరణ ప్రతికూల పరిస్థితులు ఈ ఏడాది పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విత్తుకునే సమయంలో అనావృష్టి మొక్కల ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారుతోం ది. నెల రోజులుగా కురుస్తున్న అడపాదడపా వర్షాలకు జిల్లాలోని పలు చోట్ల రైతులు పత్తి విత్తనాలు పెట్టారు. భారీ వర్షాలు లేక పోవడంతో సగం మేర విత్తనాలు మొలకెత్తలేదని రైతులు వాపోతున్నారు. మొల కెత్తిన విత్తనాలు సైతం వర్షం లేక పోవడంతో పత్తి మొక్కల్లో ఎదుగు దల లోపించిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

● జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలో 3.4 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటికే 2.70 లక్షల ఎకరాల్లో వేశారు. అలాగే వరి 58 వేల ఎకరాల్లో పం డిస్తారని అంచనా వేస్తున్నారు. ఈ వరి పంటకు ఆగస్టు వరకు సమ యం ఉన్నదని అధికారులు చెబుతున్నారు. కంది పంట కూడా 20 వేల ఎకరాలు వేయగా, జిల్లా వ్యాప్తంగా 38 వేల ఎకరాలు సాగు చేస్తా రు. ఇప్పటి వరకు జిల్లాలో సరైన వర్షాపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల రైతులు దుక్కులు దున్ని విత్తనాలు విత్తేందుకు సిద్ధం చేసుకున్నా వరుణుడు ముఖం చాటేస్తుం డడంతో ఆందోళన చెందుతున్నారు. ఈసారి ఇంకా వర్షాలు సరిపడా కురువక పోవడంతో ఆయా గ్రామాల్లో వరుణుడి కోసం రైతులు, ఆయా గ్రామాల ప్రజలు పూజలు చేస్తున్నారు. మరో వైపు కౌలు రైతులు కౌలు డబ్బులతో పాటు పెట్టుబడి పెట్టి ఆశగా ఎదురు చూస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వర్షాల కోసం ఎదురు చూడడం రైతుల వంతుగా మారింది. పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితితో రైతులు దిగాలు చెందుతున్నారు.



రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ మనోహర్(ఫైల్)

వానాకాలం పంటల సాగు ఎకరాల్లో..

పంట	పూర్తి స్థాయిలో సాగు అంచనా	ప్రస్తుతం వేసిన పంటలు
పత్తి	3,40,000	2,70,000
వరి	58,000	ఇంకా ప్రారంభం కాలేదు
కంది	38,000	20,000
పెసలు	1,700	300
సోయాబీన్	5,500	1,000
మొక్కజొన్న	700	20

● పది మండలాల్లో..

జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 వరకు 10 మండలాల్లో వర్షాపాతం తక్కువ స్థాయిలో నమోదైంది. ఇప్పుడిప్పుడే వర్షాలు మొదలవుతున్నా యి. కేవలం లింగ పూర్ మండ లంలో గరిష్టంగా వర్షం ఉం డగా, జైనూరు, సిర్పూర్ (యు), కెర మెరి మండలా ల్లో సాధారణంగా వర్షా పాతం ఉండగా, మిగిలిన మండ లాల్లో తక్కువ గా నూ, కాగజ్‌నగర్ లో సాధారణం కంటే తక్కువగాను నమో దైంది. ఈనెల 28 నుంచి వర్షాలు కొం త మేర మొదల య్యాయి. వాంకిడిలో 97.6, కెరమెరిలో 80.4, చింతలమానేపల్లిలో 79.6, సిర్పూర్(టి)లో 71.2, లింగాపూర్‌లో 68.2, ఆసిఫాబాద్‌లో 55.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బెజ్జూరులో 44.4, దహెగాంలో 40.4, కౌటాలలో 39.8, తిర్యాణిలో 37.4, సిర్పూర్ (యు)లో 35.4, పెంచికల పేటలో 34.2, జైనూరులో 26.6, రెబ్బెనలో 13.0, కాగ జ్‌నగర్‌లో 11.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

No. of Mandals with Rainfall Status	Large Excess -0	Excess - 1	Normal - [illegible]	Deficient - 10	Large Deficient - 1

Mandal wise Rainfall (mm) Data — Export to Excel

Mandal	Today's Rainfall(mm) Actual	Normal	Deviation(%)	Cummulative Rainfall (mm) on 27/06/2024 Actual	Normal	Deviation(%)	Status
Jainoor	0.0	10.3	-100	217.2	186.3	17.0	Normal
Sirpur_U	0.0	7.9	-100	171.1	161.7	6.0	Normal
Lingapur	0.0	7.6	-100	237.3	151.5	57.0	Excess
Tiryani	0.0	6.6	-100	63.2	145.7	-57.0	Deficient
Rebbana	0.0	9.1	-100	51.8	126.8	-59.0	Deficient
Asifabad	0.0	9.2	-100	81.4	151.6	-46.0	Deficient
Kerameri	5.2	8.2	-36	121.5	147.5	-18.0	Normal
Wankidi	0.0	11.9	-100	113.6	166.0	-32.0	Deficient
Kagaznagar	0.0	8.8	-100	55.1	141.5	-61.0	Large Deficient
Sirpur_T	0.0	10.1	-100	82.5	161.3	-49.0	Deficient
Kouthala	0.0	9.6	-100	97.3	159.5	-39.0	Deficient
Chintalamanepally	0.0	10.2	-100	94.0	163.5	-43.0	Deficient
Bejjur	0.0	10.3	-100	109.7	179.5	-39.0	Deficient
Penchikalpet	0.0	9.8	-100	83.7	163.1	-49.0	Deficient
Dahegaon	0.0	11.4	-100	92.8	174.6	-47.0	Deficient
District Average	0.2	9.3	-97	111.5	158.7	-30.0	Deficient

జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 వరకు కురిసిన వర్షాపాతం

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



ఆరోగ్య మందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

దహెగాం, జూన్ 30: మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆరోగ్య మంది రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పతిలో గర్భిణులకు సాధారణ కాన్పు చేయ డానికే ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నూతనంగా ప్రారంభించిన వైద్య ఆరోగ్య మందిరంలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ భవనాన్ని రూ.1.56 కోట్లతో నిర్మించినట్లు చెప్పారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్క రించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం, పీఏసీఎస్ ఛైర్మన్ తిరుపతిగౌడ్, వైస్ ఛైర్మన్ ధనుంజయ్, ఎంపీటీసీ జయలక్ష్మి, వైద్యాధికారి అశ్విని, సంజీవ్, మల్లేష్, సత్యనారాయణ, ప్రదీప్, సురేష్, గంగన్న పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం

రెబ్బెన, 30: రెబ్బెన లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిండి సదానందం, కార్యదర్శిగా చందర్, కోశాధికా రిగా అన్నం రమేశ్, డైరెక్టర్లుగా మహేందర్, భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ రెక్కల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రీజనల్ ఛైర్ పర్సన్ అరకిల్ల రాజయ్య, జోన్ ఛైర్ పర్సన్ రైతు వెంకటేశం, ఉజ్వల్ బెహర పాల్గొన్నారు.

కొమురవెల్లిలో పోచమ్మ బోనాలు

రెబ్బెన, 30: రెబ్బెన మండలం కొమురవెల్లిలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాలతో తరలివెళ్లి పోచమ్మకు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో స్థానికకులు తదితరులు పాల్గొన్నారు.

3న వార సంత వేలం

బెజ్జూరు, జూన్ 30: మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే వార సంతకు బుధవారం వేయనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారాం ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఐదు వేల రూపాయల దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాగజ్‌నగర్, జూన్ 30: కాగజ్‌నగర్ మండలం చింతగూడ జడ్పీఎస్ఎస్ పాఠ శాలలో ఆదివారం 1998-99 బ్యాచ్‌కు చెందిన ఎస్సెస్సీ విద్యార్థులు సమ్మేళన కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు పాఠాలు బోధించిన గురు వులను ఘనంగా సన్మానించారు. సుమారు 25 ఏళ్ల అనంతరం కలుసుకుని చిన్ననాటి ఘటనలను గుర్తు చేసుకున్నారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

దహెగాం, జూన్ 30: దహెగాం మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు విధిగా సకాలం లో హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిర్పూర్(యు), జూన్ 30: మండల కేంద్రతో పాటు మారుమూల గ్రామాలకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఏఈ సాయిక్రిష్ణ ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ ఉండదని, వినియోగదారులు గమనించి సహకరిం చాలని ఆయన కోరారు.

తలనొప్పిగా మారిన డంపింగ్ యార్డు



రాజుల్‌గూడ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు

- దుర్గంధంతో ప్రజల అవస్థలు
- మరో చోట ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి

జైనూర్, జూన్ 30: పారిశుధ్యం, పర్యావరణ పరిపరక్షణ కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నిర్వాహణ అధికారులకు తల నొప్పిగా తయారైంది. మండలకేంద్రంలోని కాసు పటేల్‌గూడ, రాజుల్‌గూడ, కాలేజీగూడ వాసులు డంపింగ్ యార్డు దుర్వాసనను భరించలేక పోతున్నారు. వ్యవర్థ పదార్థాలను సక్రమంగా నిర్వర్తించడం ద్వార పర్యావరణం కాపాడుకోవచ్చనే సదుద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లా వ్యాప్తంగా డంపింగ్ యార్డులను ఏర్పాటు చేశారు. జైనూరు మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను 26 గ్రామ డంపింగ్ యార్డులున్నాయి. ఈ మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు6.282 మంది జనాభా ఉంది. రాగా మండల కేంద్రం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డుతో ఆరోగ్య పరమైన సమస్యలు తలేత్తుతున్నాయని కాసుపటేల్‌గూడ ఆదివాసులు ఇదివరకే స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. డంపింగ్ యార్డును సత్వరమే తొలగించాలని కోరారు. జైనూర్ సమీపంలో ఉన్న డపింగ్ యార్డులో ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్‌లు, చికెన్ వ్యర్థ పదార్థాలతో దుర్గంధం భరించలేక పోతున్నామని తద్వార ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలో ప్రతి గురువారం వారాంతపు సంత కొనసాగుతోంది. ఈ సంతకు కెరమెరి, ఉట్నూరు, నార్నూరు, లింగాపూర్, సిర్పూర్(యు), జైనూర్ మండ లాల ప్రజలు, వ్యాపారులు వస్తుంటారు. వ్యాపార సముదాయాల్లో పెరుకు ఎ ోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

● స్థలం కొరత..

మండల కేంద్రంలో స్థలం కొరత తీవ్రంగా ఉంది. మండల కేంద్రం చుట్టున ప్రభుత్వ భూమి అసలే లేదు. దీంతో ప్రస్తుత మున్న డంపింగ్‌యార్డును ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులకు అంతుపట్టడం లేదు. స్థలం అందుబాటులో లేనందున డంపింగ్‌యార్డు సమస్య అధికారులకు తలనొప్పిగా తయారైంది. ఇదివరకే సంబంధిత అధికారులను డంపింగ్ యార్డు కోసం సంప్రదించామని మండల కేంద్రం చుట్టు ప్రభుత్వ భూమి లేదని సమాధానం ఇచ్చారని గ్రామ పంచాయతీ ఈవో ఉదయ్ రాంప్రసాద్ తెలిపారు. కాగా మండల కేంద్రం చుట్టూ అటవీభూమి ఉందని, అందులో డంపింగ్‌యార్డు కోసం కొంతస్థలం కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం..



డంపింగ్‌యార్డు పక్కనే కాసుపటేల్‌గూడ ఉంది. అదే విధంగా ప్రాథమిక, జిల్లాపరిషత్ పాఠశాలల నిర్వహణ కొనసాగుతోంది. దుర్గంధం మూలంగా అనారోగ్యం బారిన పడుతున్నాం. డంపింగ్‌యార్డు నిర్వాహణ గ్రామపం చాయతీకి దూరంగా ఏర్పాటు చేయాలి. అలా చేస్తే గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

- గున్వంత్‌రావ్, కాసుపటేల్‌గూడ

108లో ప్రసవం

జైనూర్, జూన్ 30: మండలంలోని మర్కగూడకు చెందిన మడావి కవిత (27) ఆదివారం 108లో కవల పిల్లలకు జన్మనిచ్చింది. కవిత పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో ప్రసవించిందని పైలట్ ఆడ దయాకర్, ఏఎన్ఎం రామేశ్వరీ తెలిపారు.

నీటి కొరతతో విద్యార్థినుల ఇబ్బందులు

జైనూర్, జూన్ 30: మండలంలోని భూసిమెట్ట బాలి కల గురుకులం పాఠశాలలో నీటి కొరత ఉందని, దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ జాడి రవిందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని చెప్పారు. ఈ విషయమై వాటర్‌గ్రీడ్ ఏఈని ఫోన్‌లో సంప్రదిం చి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన హైదరాబాదులో ఉన్నట్లు సమాధానం ఇస్తున్నారని వివరించారు.. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు బొజ్జుబాయి, నరేష్, జీతేందర్, సురేష్, సురేఖ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమస్యలు పరిష్కరించాలి

లింగాపూర్, జూన్ 30: అధికారులు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని ఎంపీపీ అడె సవిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ అడె సవిత అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు జవాబుదారీతనంతో పని చేస్తూ సేవ లందించాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసి రక్కబాయి, వైస్ ఎంపీపీ ఆత్మరాం, ఎంపీటీసీ సలాం శేఖర్, ఎంపీడీవో రామేశ్వరం, ఎంపీవో ఉమర్ శరీఫ్ పాల్గొన్నారు.



మైనింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

మందమర్రిరూరల్(కాసిపేట), జూన్ 30: మైనింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరి స్తామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామిలు అన్నారు. ఆదివారం సోమగూడెం భరత్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనింగ్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి న్యాయమైన సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. కాసిపేట 1వ గని ఉపాధ్యక్షునిగా శ్రీహరి, కార్యదర్శిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, ఇన్‌చార్జీగా శ్రీనివాస్, దినేష్, ఉదయ్, మహేందర్, జనరల్‌షిఫ్ట్ ఇన్‌చార్జీగా రాజు, వర్కుమెన్ ఇన్‌స్పెక్టర్‌గా రంజిత్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మీనుగు లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శి రాజేందర్, సురేష్, కమిటీ సభ్యులు లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఆర్‌కే 6 మైనింగ్ స్టాఫ్ పిట్ కమిటీ

శ్రీరాంపూర్, జూన్ 30: శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే 6 మైనింగ్ స్టాఫ్ పిట్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా సమక్షంలో ఉపాధ్యక్షుడిగా మోతె రమేష్, కార్యదర్శిగా కిన్నెర చంద్రమౌళి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కేదారి రమేష్, ఏ రిలే కార్యదర్శిగా ముద్దసాని అనుదీప్, బీ రిలే కార్యదర్శిగా బొడ్డు సాయికృష్ణ, సీ రిలే కార్యదర్శిగా తాళ్ల రవికుమార్, జనరల్ షిఫ్ట్ కార్యదర్శిగా బోయిన నర్సయ్యను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, ఏరియా కార్యదర్శి మారుపెల్లి బాపు, ఆర్‌కె 6 పిట్ కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా రాజశేఖర్



రాజశేఖర్

మందమర్రిటౌన్, జూన్ 30: టీబీజీకేఎస్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మందమర్రి 1వ జోన్‌కు చెం దిన ఓ రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రా మ్మూర్తి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజశేఖర్ మూడు న్నర దశాబ్దాలుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు చేశారు.

సింగరేణి సీఎండీకి 'ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ' అవార్డు

- ప్రదానం చేసిన గ్రీన్ మ్యాపుల్ సంస్థ



అవార్డు అందుకుంటున్న సీఎండీ బలరాం

శ్రీరాంపూర్/మందమర్రి టౌన్, జూన్ 30: సింగరేణి సీఎండీ బలరాం ఆదివారం మ్యాన్ ఆఫ్‌తెలంగాణ అవార్డును అందుకున్నారు. గతంలో సంస్థ పక్షాన, స్వయంగా పలు అవార్డులు పొందిన ఆయన తాజాగా ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు సొం తం చేసుకున్నారు. 2024 సంవత్సరానికిగాను హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ సంస్థ ఆదివారం హైదరాబాద్‌లో ఆయనకు అవార్డు ప్రదానం చేసింది. దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్ష ణకు కృషి చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థలు, వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ప్రతి ఏడాది అవార్డులు అందజేస్తోంది. ఈ సందర్భంగా గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఎండీ అశుతోష్ వర్మ మా ట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆరు కోట్లకుపైగా మొక్కలు నాటిందని, అందులో సుమారు 18 వేల మొక్కలు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం స్వయంగా నాటారని చెప్పారు. ఆరు జిల్లాల్లో 35 చిన్న అడవు లను సృష్టించారని, ఇది దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు. అనంతరం సింగరేణి సీఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నామన్నారు. పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగాఆ 2021-22 సంవత్సరంలో సింగరేణిని కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎంపిడిఐ గుర్తించిందని తెలిపారు8. ప్రతి అడుగూ పచ్చదనం అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే ఆరు కోట్ల మొక్కలు నాటామని చెప్పారు. ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. అలాగే తాను వ్యక్తిగతంగా మరో 2 వేల మొక్కలు నాటితే 20 వేల నాటినట్లవుతుందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు పర్యావరణంపై మమకారం పెంచేలా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ బోధిస్తూ, ప్రతీ క్లాస్‌లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమిస్తున్న ట్లు తెలిపారు. తాను పొందిన అవార్డు సింగరేణీయులందరికీ స్ఫూర్తినిస్తుందని వివరించారు.

ఊరూరా బోనాల సందడి



లంబాడిపల్లిలో బోనాలతో వెళ్తున్న మహిళలు, మంచిర్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, రోడ్డు మైసమ్మకు ఆటో యజమానుల పూజలు

భీమారం, జూన్ 30: మండల కేంద్రంలోని కొత్తగూడెం ముదిరాజ్ కాలనీలో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాల పండగను కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. నాయకులు శంకర్, కొమురయ్య, చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, రాజ్‌కుమార్, లక్ష్మణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని లంబాడిపల్లి గ్రామస్థులు ఊరు పోచమ్మకు పూజలుచేశారు. మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కోళ్లను మేకలను బలిచ్చారు.

మంచిర్యాల అర్బన్: పట్టణంలోని హమాలీ వాడ కట్ట పోచమ్మ దేవాలయంలో జరిగిన బోనాల జాతరలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పాల్గొన్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వేమనపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఘనంగా పోచమ్మ తల్లికి నైవేద్యాలను సమర్పించారు. రైతులు పోచమ్మకు బియ్యంతో వండిన నైవేద్యం, గారెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. కోళ్లను, మేకలను బలిచ్చి సహపంక్తి భోజనాలు చేశారు.

హాజీపూర్: నర్సింగాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది. పసుపు,కుంకుమ వేప కొమ్మలతో అలంకరించిన బోనాలను మహిళలు తలపై పెట్టుకుని గ్రామంలోని పుర వీధుల్లో గుండా పోచమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు సాగింది. శివసత్తుల పూనకాలు డప్పుచప్పుళ్లు హోరెత్తాయి. కోళ్ల, మేకలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

దండేపల్లి: మండలం కేంద్రంలో ఎల్లయ్యపల్లె వంతెన సమీపంలోని ఆటో ట్రాలీ, బొలెరో వాహన యునియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాహన యజమానులు, డ్రైవర్లు రోడ్డు మైసమ్మకు పూజలు నిర్వహించారు. వాహన నిర్వాహకులు, డ్రైవర్లు ఆటోలను వరుస క్రమంలో పెట్టి రోడ్డు మైసమ్మకు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం మేకలు, కోళ్లను బలి ఇచ్చారు.

పలువురికి సన్మానం

మందమర్రిరూరల్(కాసిపేట), జూన్ 30: కాసిపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ పదవీ విరమణ పొందగా ఆదివారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఐఈవో శైలజ ఘనంగా శాలువాలతో సన్మానించారు. కొమురంభీంజిల్లా డీఐఈవో శంకర్, ప్రిన్సిపాళ్లు అధికారులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: మంచిర్యాలకు చెందిన డాక్టర్ శరత్‌బాబును ఆదివారం విజయవాడలో వాకర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శతమానం భవతి కార్యక్రమంలో భాగంగా ముందస్తు డాక్టర్స్ డే వేడుకల సందర్భంగా శరత్‌బాబును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. మిత్రులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణానికి చెందిన జ్యోతిష్య, వాస్తు నిపుణులు డాక్టర్ కాంపల్లి సమ్మయ్య మహానంది పురస్కారాన్ని అందుకున్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు ద్వారా సనాతన ధర్మంపై మక్కువతో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో మహానంది అవార్డును, జాతీయ పురస్కార సన్మాన పత్రాన్ని అందజేశారు.

జన్నారం: చింతగూడ గ్రామానికి చెందిన సింహరాజు ప్రభాకరాచార్యులకు నంది అవార్డు వచ్చింది. ఆదివారం కరీంనగర్‌లో తెలుగు వెలుగు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పీవీ నర్సింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాకరాచార్యులకు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ అవార్డు అందించారు.

అనాథ పిల్లలకు యూనిఫామ్స్ అందజేత

మంచిర్యాల అర్బన్, జూన్ 30: జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణంలో ని ఆనంద నిలయం అనాథ పిల్లలకు చెన్నూరుకు చెందిన పిల్లలమర్రి దర్శన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కీర్తన, అజయ్‌లు రూ.13వేల విలువ గల యూనిఫామ్స్‌ను ఆదివారం పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, ఆశ్రమ ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీమిండియా విజయంతో సంబరాలు

మంచిర్యాల అర్బన్, జూన్ 30: టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా జట్టు విజయం సాధించడంతో ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారులు జాతీయ జెండాను చేత బట్టి సంబరాలు జరుపుకున్నారు. కప్ గెలుపులో జట్టు క్రీడాకారులు చేసిన కృషిని వారు కొనియాడారు.

బెల్లంపల్లి: ఇండియా జట్టు వరల్డ్‌కప్ గెలిచిన సందర్భంగా పాత బస్టాండ్‌లోని వర్తక వ్యాపారులు సంబరాలు నిర్వహించారు. బీఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆలీ కేక్ కట్ చేశారు. ఉస్మాన్‌బాయ్, మహేష్‌మనీ, అంజి, రాకేష్, లక్ష్మణ్, ఆయాన్, కార్తీక్‌రమ్య పాల్గొన్నారు.

పిల్లల పార్కులో వాకర్స్ సభ్యుల శ్రమదానం

మంచిర్యాల అర్బన్, జూన్ 30: పట్టణంలోని రాముని చెరువు సమీపంలో గల పిల్లల పార్కులో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డీఎస్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

చెన్నూరు, జూన్ 30 : డీఎస్ అంత్యక్రియల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పాల్గొన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో డీఎస్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

చట్టవ్యతిరేకంగా శిశువును దత్తత తీసుకున్న దంపతులు

- శిశువును శిశుగృహకు తరలింపు, కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జూన్ 30 : నిబంధనలకు విరుద్ధంగా కేవలం నోటరీ చేయించుకుని ఒక శిశువును దత్తత తీసుకున్న విషయంపై కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆ శిశువును స్వాధీనం చేసుకుని సంరక్షణార్థం కరీంనగర్ శిశుగృహకు తరలించారు. బాలల సంరక్షణ సమితి అధికారులు, కరీంనగర్ రెండో టౌన్ సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సంతానం లేనివారు ఎవరైనా జిల్లా బాలల సంరక్షణ సమితికి దరఖాస్తు చేసుకుని ఆ శాఖ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. ఆ నిబంధనలు పాటించకుండా కరీంనగర్‌లోని హరిహరనగర్‌కు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయ దంపతులు వారికి సంతానం లేకపోవటంతో మాతాశిశు ఆసుపత్రిలో జన్మించిన 14 రోజుల శిశువును ఇద్దరు మధ్యవర్తుల సహకారంతో తల్లిదండ్రులతో నోటరీ రాయించుకుని దత్తత తీసుకున్నారు. దీనిపై బాలల సంరక్షణ సమితికి ఫిర్యాదు రాగా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌కు చెందిన ఒడ్డెపల్లి అంజనేయులు భార్య గొంటి మౌనికకు జనవరి 31న కరీంనగర్ మాతాశిశు ఆసుపత్రిలో ఆడ శిశువు జన్మించింది. అయితే ఆ శిశువును పోషించే స్తోమత లేదని మాతాశిశు ఆసుపత్రిలోని సెక్యూరిటీగార్డు కక్కర్ల పర్శరాంకు శిశువు తండ్రి తెలిపాడు. ఈ విషయం పర్శరాం అతని స్నేహితుడు చెరుకు రవీందర్‌రెడ్డికి తెలపగా అతడి బావ అయిన లింగాల రాజిరెడ్డి దంపతులకు చెప్పాడు. ఆ శిశువును తాము దత్తత తీసుకుంటామని మధ్యవర్తులు పర్శరాం, రవీందర్‌రెడ్డిలకు తెలపటంతో వారు శిశువు తండ్రి ఆంజనేయులుతో మాట్లాడి అడ్వకేట్ వద్ద నోటరీ రాయించుకుని శిశువును దత్తత తీసుకున్నారు. కొద్ది నెలల తరువాత ఆంజనేయులు తన కూతురు తనకే కావాలని మధ్యవర్తులను అడగడంతో ఈ విషయం బయటకు పొక్కి బాలల సంరక్షణ సమితికి ఫిర్యాదు అందింది. ఈ నెల 29న బాలల సంరక్షణ సమితి అధికారులు శిశువు దత్తత తీసుకున్న దంపతుల వద్దకు వెళ్లి విచారణ జరపగా తాము నోటరీ ద్వారా దత్తత తీసుకున్నామని తెలిపారు. శిశువు దత్తత అనేది నోటరీ ద్వారా చెల్లదని ఆ శిశువును ఆదివారం కరీంనగర్ రెండో టౌన్‌కు తీసుకువచ్చారు. శిశువును సంరక్షణార్థం శిశుగృహకు తరలిస్తామని సీఐ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా శిశువును దత్తత తీసుకున్న రవిందర్, దత్తత ఇచ్చిన దంపతులు, మధ్యవర్తులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. కాగా అంజనేయులు తన 14 రోజుల కూతురును దత్తత ఇచ్చేందుకు కొంత మొత్తం డబ్బులు తీసుకున్నట్లు సమచారం. మళ్లీ మరికొన్ని డబ్బులు కావాలని మధ్యవర్తులకు ఫోన్ చేసి వేధిస్తుండటంతో వారు బాలల సంరక్షణాధికారులకు ఫోన్ చేసి విషయం తెలిపారని తెలిసింది.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పెగడపల్లి, జూన్ 30: పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన ముంజ రాజు (31) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గ్రామస్థులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముంజ రాజు ఈ నెల 26న బతికెపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గ్రాయాల పాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు రాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ రామకృష్ణ తెలిపారు.

తహసీల్దార్, మరో ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు

పెద్దపల్లి రూరల్, జూన్ 30: ఓ భూమి విషయంలో ఒక తహసీల్దార్‌తో పాటు మరో ఇద్దరిపై చీటింగ్, ఫోర్జరీ కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి మండలం పెద్దబోంకూర్ గ్రామ మాజీ సర్పంచ్ గర్రెపల్లి విశ్వనాధంకు చెందిన సర్వే నెంబర్ 669లో గల 6 గుంటల భూమిని గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటేషం, కారుపాకల సంపత్ కుమార్ పేరున కార్యాలయ ఇన్‌వార్డ్ నెంబర్ ఫైల్ ప్రాసెస్ లేకుండానే అక్రమంగా 2011-12లో అప్పటి తహసీల్దార్ పట్టా చేశారని కోర్టును బాధితుడు ఆశ్రయించాడు. విచారణ అనంతరం కోర్టు ఆదేశాల మేరకు ముగ్గురుపై పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ ఐపీసీ 420, 468, 471, క్రైం నంబర్ 277/2024 పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు పెద్దపల్లి మండలంలో ఫోర్జరి, చీటింగ్ కేసు సంబంధించిన విషయాల్లో అధికారులపై కేసు నమోదు అయిన దాఖలాలు లేవు. కోర్టును ఆశ్రయించడం వల్ల తగిన న్యాయం జరిగిందని బాధితుడు హర్షం వ్యక్తం చేశాడు.

తహసీల్దార్, 12 మందిపై అట్రాసిటీ కేసు నమోదు

పెద్దపల్లి రూరల్, జూన్ 30: ఓ భూమి విషయంలో తహసీల్దార్‌తోపాటు మరో 12 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోర్జరీ, చీటింగ్ కేసు నమోదు అయింది. మండలంలోని పెద్దబోంకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చిన్నకల్వల గ్రామానికి చెందిన కలువల శంకర్‌కు సర్వే నంబర్ 478/డి లో ఎకరం ఐదు గుంటల భూమి ఉంది. అయితే ఆ భూమిలో నుంచి ఎనిమిది గుంటల భూమిని కల్వల శంకరయ్య పేరును ఇన్‌వార్డు నంబర్ ఫైల్ లేకుండానే అక్రమంగా తహసీల్దార్ పట్టా చేశారని బాధితుడు కలువల శంకర్ పేర్కొన్నాడు. పలుమార్లు కలెక్టర్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరిగిన న్యాయం జరగక పోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు శంకర్ తెలిపారు. కోర్టు తీర్పునివ్వడంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో తహసీల్దార్‌తో పాటు మరో 12 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, ఫోర్జరీ, చీటింగ్ కేసు నమోదు అయినట్లు బాధితుడు శంకర్ తెలిపారు.

బావిలో పడిన పిల్లిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

సిరిసిల్ల క్రైం, జూన్ 30: సిరిసిల్ల పట్టణంలోని శివాలయం సమీపంలో గల ఓ ఇంట్లోని చేదబావిలో పిల్లి పడింది. పిల్లిని రక్షించుమని ఇంటి యజమాని మోహనమూర్తి ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. అగ్నిమాపక సిబ్బంది బావిలో పడిన పిల్లిని బయటకు తీసి కాపాడారు.

జగదాంబ కాలనీలో చైన్ స్నాచింగ్

నస్పూర్, జూన్ 30: పట్టణంలోని జగదాంబకాలనీలో ఆదివారం సాయంత్రం నడుచుకుంటు వెళుతున్న మురికి భాగ్యలక్ష్మి వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పుస్తెలతాడు లాక్కెళ్లారు. కూరగాయాలు తీసుకుని ఇంటికి వెళుతున్న సమయంలో ఇద్దరు బైక్‌పై ఉండగా మరో వ్యక్తి ఆమెను వెంబడించి పుస్తెల తాడును తీసుకెళ్లాడు. వృద్ధురాలు కేకలు వేయగా బైక్ పై పారిపోయారు. కేకలు విని కాలనీవాసులు రావడంతో జరిగిన విషయం తెలిపింది. సుమారు నాలుగు తులాల పుస్తెల తాడును ఎత్తుకెళ్ళారని బాధితురాలు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలంకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పుటేజీలను సీఐ ఆకుల అశోక్, ఎస్సై రవి కుమార్, లతో పాటు మంచిర్యాల క్రైం బ్రాంచీ పోలీసులు పరిశీలిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో వృద్ధుడి మృతి

బెల్లంపల్లి, జూన్ 30: మండలంలోని బూదాకుర్దు గ్రామానికి చెందిన మేడం పోచమల్లు (65) విద్యుత్‌షాక్‌తో ఆదివారం మృతిచెందాడు. పోచమల్లు ఆదివారం ఉదయం ఇంట్లో విద్యుత్ సరఫరా లేకపోవడం గమనించి ఇంటి బయటకు వెళ్లి చూశాడు. విద్యుత్ స్తంభం నుంచి ఇంట్లోకి సరఫరా అయ్యే సర్వీసు వైరు తెగి ఉండడం గమనించాడు. వెంటనే ఇంట్లోని కటింగ్ ప్లేర్ తీసుకువచ్చి సర్వీసు వైరును జాయింట్ చేయడానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మంచిర్యాల అర్బన్, జూన్ 30: మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని తీవ్ర గాయాలైనట్లు జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ సంపత్ ఆదివారం తెలిపారు. 40-45 సంవత్సరాల వయసు ఉంటుందని, చికిత్స నిమిత్తం ప్రభుతాసుపత్రికి తరలించామని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8328512176, 8712658596 నెంబర్లను సంప్రదించాలన్నారు.

లారీ బోల్తా

మందమర్రిటౌన్, జూన్ 30: పట్టణంలోని పాలవాగు పాక్తిస్తాన్ క్యాంపు సమీపంలోని వంతెన వద్ద అదుపు తప్పి బొగ్గు టిప్పర్ బోల్తా పడింది. మందమర్రి నుంచి సీఎస్పీకి బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి. వంతెన వద్ద మూల మలుపు ఉండడంతో పాటు వీధిలైట్లు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

వ్యక్తి రిమాండ్

కన్నెపల్లి, జూన్ 30: ఓ మహిళను రెండేళ్ళుగా బెదిరిస్తూ అత్యాచారానికి పాల్పడడంతో బాధిత మహిళ ఫిర్యాదు మేరకు గోమాస దేవదాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ గంగారాం తెలిపారు. ఏనయ్యపల్లి గ్రామానికి చెందిన దేవదాస్ మహిళను అత్యాచారానికి పాల్పడడం, బెదిరించడంతో బాధిత మహిళ ఫిర్యాదు చేసిందన్నారు. శనివారం రాత్రి బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అడవులను కొల్లగొట్టే కార్పొరేట్‌లను ప్రతిఘటించాలి



మాట్లాడుతున్న లాల్‌కుమార్

హాజీపూర్, జూన్ 30: అడవులను, ఖనిజ సంపదలను కొల్లగొట్టే కార్పొరేట్‌లను ప్రతిఘటించాలని ఏఐకే ఎంఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి లాల్‌కు మార్ అన్నారు. ఆదివారం నాగారం, ర్యాలీగడ్‌పూర్ గ్రామంలో నిర్వహిం చిన సభల్లో ఆయన మాట్లాడుతూ జూన్30న సంతాల్ ఆదివాసీలు భూ స్వాములకు, వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. ప్రస్తుతం భూములు, అడవులను, ఖనిజ సంపదలను కాపాడుకోవాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఆదివాసీ అమరుల త్యాగా లను స్మరించుకుంటూ సామాజిక, ఆర్థిక, సంస్కృతిపై జరుగుతున్న దాడు లను ప్రతిఘటించాలని పేర్కొన్నారు. పాపయ్య, సోనేరావు, శ్రావణ్‌కుమార్, గంగు, తిరుపతి, రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు


ఉమెన్స్ సింగిల్‌లో గెలుపొందిన శ్రేష్టారెడ్డికి బహుమతి అందజేస్తున్న అదనపు కలెక్టర్

ఏసీసీ, జూన్ 30: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రీన్‌సిటీ మాస్టర్స్ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. అదనపు కలెక్టర్ మోతిలాల్ విజేతలకు బహుమతులు అందించారు. సింగరేణి జీఎం సంజీవరెడ్డి ఫైనల్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్‌లో మెన్స్ సింగిల్స్ విన్నర్‌గా హైద్రాబాద్ జిల్లాకు చెందిన లోకేష్ రెడ్డి, రన్నర్‌గా జనగాంకు చెందిన అజయ్ కార్తీక్, మూడో స్థానంలో మెదక్ జిల్లాకు చెందిన సాహస్ కుమార్, నాలుగో స్థానంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రణవ్ నిలిచారు. వుమెన్స్ సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా హైద్రాబాద్‌కు చెందిన శ్రేష్టారెడ్డి, రన్నర్‌గా రంగారెడ్డి జిల్లాకు చెందిన రక్షితశ్రీ, మూడో స్థానంలో జనగాం జిల్లాకు చెందిన కీర్తి, నాలుగో స్థానంలో హైద్రాబాద్ జిల్లాకు చెందిన అభిలాష నిలిచారు. మెన్స్ డబుల్స్‌లో విన్నర్‌లుగా రంగారెడ్డి, హైద్రాబాద్ జిల్లాలకు చెందిన వర్షిత్‌రెడ్డి, విగ్నేష్ నిలువగా, రన్నర్‌లుగా రంగారెడ్డి జిల్లాకు చెందిన శశాంక్, సుదీష్ నిలిచారు. వుమెన్స్ డబుల్స్‌లో విన్నర్‌గా హైద్రాబాద్ జిల్లాకు చెందిన అభిలాష, లక్ష్మీరిధిమ, రన్నర్‌లుగా ఖమ్మం, హైద్రాబాద్ జిల్లాలకు చెందిన హర్షిత, శ్రావ్య నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో విన్నర్లుగా మెదక్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన సాత్విక్‌రెడ్డి, వైష్ణవి, రన్నర్‌లుగా హైద్రాబాద్‌కు చెందిన విగ్నేష్, సాయిశ్రావ్యలు నిలిచారు. టోర్నమెంట్ విన్నర్లు జాతీయ, రన్నర్‌లు సౌత్ జోన్‌లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్, జీఎం సంజీవ రెడ్డిలు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. మంచిర్యాలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినందుకు అసోసియేషన్ బాధ్యులను, ఆర్గనైజింగ్ కమిటీని అభినందించారు. టోర్నమెంట్ కన్వీనర్ గాజుల ముకేష్ గౌడ్, అబ్జర్వర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్, రెఫరీ మల్లికార్జున్, మ్యాచ్ కంట్రోలర్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసు, బండ మీనారెడ్డి, ట్రెజరర్ సత్యపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు మధు, రమేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజలింగు, కృష్ణ, పీఈడీలు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులుగా ఎంపిక


విద్యార్థిని సన్మానిస్తున్న జగిత్యాల తహసీల్దార్

జన్నారం, జూన్ 30: మండల కేంద్రానికి చెందిన జాడి స్పందన వ్యవసాయాధికారిగా ఎంపికైనందున జగిత్యాల తహసీల్దార్ చిత్రు, తల్లిదండ్రులు రేణుక రాజలింగంలు ఆదివారం సన్మానించారు. స్పందన ప్రొఫెసర్ జయశంకర్ యూని వర్శిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసింది. 2023లో టెక్నికల్ అసిస్టెంట్‌గా ఎంపికై ప్రస్తుతం మంచిర్యాలలో ఉద్యోగం చేస్తుందన్నారు. గతేడాది మేలో జరిగిన టీపీపీఎస్‌సీ ఫలితాల్లో స్పందన వ్యవసాయాధికారిగా ఉద్యోగం సాధిం చిందన్నారు.


పెండ్యాల సాయికిరణ్

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సాయికిరణ్ రాష్ట్రస్థాయిలో 42వ ర్యాంకు సాధించి వ్యవసాయ శాఖ అధికారి ఉద్యోగానికి ఎంపికయ్యారు. సాయికిరణ్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బీఎస్సీ అగికల్చర్ పూర్తి చేశాడు. ఏవో ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబసభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మంచిర్యాల, జైపూర్, లక్షెట్టిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏసీసీ, జూన్ 30: రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించారు. పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపారు. నాటి గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు చంద్రసుశీల, యోగేశ్వర్, సుగుణ, శంకర్, వైకుంఠం, ప్రసన్న రాణి, విద్యార్థులు లింగమూర్తి,ప్రేంసాగర్,సత్యం, ప్రమీల, కవిత తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: ఇందారంలోని శ్రీనివాస హైస్కూల్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఎంవై ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. 1998-99 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏండ్ల తర్వాత ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ప్రిన్సిపాల్ గంధం రాజన్న, ఉపాధ్యాయులు రామన్న, రాజన్న, శ్రీనివాస్, చంద్రమౌళి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: పట్టణంలోని రవీంద్రభారతి హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలంరించింది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో 2007-08 పదో తరగతికి చెందిన విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు.

ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యా యుడు కందుల తిరుపతి, ఉపాధ్యాయులు లక్ష్మీ రాజం, శ్రీనివాస్, సత్యం, గౌతం, అనీష్ పాల్గొన్నారు.

ఎస్టీపీపీ జీఎంగా శ్రీనివాసులు



జైపూర్, జూన్ 30: జైపూర్‌లోని ఎస్టీపీపీ జీఎంగా కొండారెడ్డి శ్రీనివాసులును నియమిస్తూ ఆదివారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1 నుంచి నూతన జీఎంగా బాధ్యతలు శ్రీనివాసులు చేపట్టనున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ


పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న డీసీపీ

భీమారం, జూన్ 30: భీమారం పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ భాస్కర్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రశీదులు ఇవ్వాలని సూచించారు. డయల్ 100కు వెంటనే స్పందించాలని సూచించారు. ఏసీపీ వెంకటేశ్వర్, ఎస్‌ఐ రాములు, హెడ్‌కానిస్టేబుల్ మాచర్ల సిబ్బంది ఉన్నారు.

రాజ్‌భవన్ ముట్టడిని జయప్రదం చేయాలి

కన్నెపల్లి, జూన్ 30 : నీట్ పరీక్షను రద్దు చేయాలని సోమవారం రాజ్‌భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం మెట్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 5న నిర్వహించిన నీట్ పేపరు లీకేజీ అయ్యిందన్నారు. లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థులు, యువకులు తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు. నాయకులు అశోక్‌నరేష్, రాజన్న, సిద్దార్థ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



హాజీపూర్, జూన్ 30: హాజీపూర్ మండలం ముల్కల్లకు చెందిన బోయిన రాజ్‌కుమార్ ఇటీవల మృతిచెందగా మంచిర్యాల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో రాజ్‌కుమార్‌తో కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబీకులకు అందించారు. మిత్రులు పూదరి ప్రభాకర్,పాత నరేష్, రాజన్న,ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా పోడు సాగు చేయొద్దు

- అడవుల సంరక్షణకు పాటుపడాలి
- విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి
- జిల్లా ఇన్‌చార్జిమంత్రి సీతక్క


ఆసిఫాబాద్‌లో డైట్ కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 30: గిరిజన రైతులు కొత్తగా భూములను పోడుసాగు చేయ వద్దని జిల్లా ఇన్‌చార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, నాలుగు కోట్లతో నిర్మించిన డైట్ కళాశాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, దాసరి వేణు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌తో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న భూముల జోలికి అటవీ అధికారులు రాకుండా వారికి ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అదే సందర్భంలో కొత్తగా అటవీ భూములు సాగు చేయకూడదన్నారు. అలాగే చేసినట్లయితే ఇప్పటి వరకు సాగు చేసుకుంటున్న భూములకు కూడా ఇబ్బంది ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. తాను గతంలో ప్రతిపక్షంలో ఉండగా రైతులకు ఏదైతే చెప్పానో ప్రస్తుతం కూడా అదే విషయం చెబుతున్నట్లు వివరించారు. గిరిజన రైతులు సహకరించాలని కోరారు. డైట్ కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభయ్యేలా చర్యలు తీసుకుంటామని దీని కోసం జులై 7న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమీక్షా సమావేశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం డైట్ కళాశాల ప్రారంభోత్సవంపై సమీక్షలో చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ డైట్ కళాశాలకు మెయిన్ రోడ్డు నుంచి రావడానికి అవసరమైన రహదారి వెంటనే నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, పరీక్షల సహాయ సంచాలకులు ఉదయబాబు, ప్రిన్సిపాల్ శ్వేత, తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లాకేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదివారం జిల్లా కేంద్రంలోని వచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశా రు. జిల్లా కేంద్రంలో పెద్దాసుపత్రి ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నా రు. ఇక్కడ వైద్యులు లేకపోవడంతో రోగులను మంచి ర్యాల, కరీంనగర్ తదితర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నా రని వెంటనే వైద్యులను నియమించాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు నెల నెల వేతనాలు ఇ వ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దినకర్, రాజేందర్, బాలాజీ, నగేష్, మహేష్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

- అభివృద్ధి బాటలు వేద్దాం

కాగజ్‌నగర్: రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి బాటలు వేద్దామని జిల్లా ఇన్‌చార్జిమంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కాగజ్‌నగర్‌లో ఆదివారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, రాష్ట్ర నిధులతో అభివృద్ధికి పాటుపడుతామని చెప్పారు. ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. సిర్పూరు నియోజకవర్గా పరిధిలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జడ్పీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటు పడినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ షహీన్ సుల్తానా, పాలకవర్గ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్‌తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యానారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీర భద్రచారి, తదితరులు పాల్గొన్నారు. అనతరం పార్టీ కార్యకర్తలతో మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్ సిర్పూరు నియోజకవర్గంలోని పోడు సమస్యలను వివరించారు. కాగజ్‌నగర్ మండలంలోని రాంనగర్ విలేజీలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా రూ.1.50 కోట్ల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించారు. అలాగే రాంగనగర్, కాపువాడలో రూ.20లక్షలతో అంచనాతో చేపట్టిన సబ్ సెంటర్లను ప్రారంభించారు. కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.45లక్షలతో మంచినీటి ట్యాంకుకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు పలు సంఘాల నాయకులు వినతి పత్రాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏట్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అలాగే ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న తునికాకు రాయల్టీ డబ్బులను విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో సీఐలు శంకరయ్య, అల్లం రాంబాబు బందోబస్తు నిర్వహించారు.

రెబ్బెన: విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలువాలని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రేపటి తరాలు సన్మార్గంలో నడిచేలా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగిందన్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతతో పాటు మొక్కలు పెంచాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు.

(సిర్పూర్‌యు)/లింగాపూర్: విద్యార్థులు విద్యాభ్యాసంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి సీతక్క అన్నారు. సిర్పూర్ (యు), లింగాపూర్‌లో కేజీబీవి పాఠశాలలను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావ్, కలెక్టర్ వెంకటేష్ దోత్రె, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

వర్షాలు కురువాలని గ్రామదేవతలకు జలాభిషేకం


తలోడిలో నీటి బిందెలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

కౌటాల, జూన్ 30: వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ కౌటాల మండలం తలోడి గ్రామస్థులు ఆదివారం గ్రామదేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా సమృద్ధిగా వర్షాలు కురవక పోవడంతో పంట చేనులలో విత్తనాలు ముగిరిపోతున్నాయని చెప్పారు. దీంతో నష్ట పోవాల్సి వస్తుందని పంటలు కురవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఇళ్ల నుంచి బిందెలతో నీటిని తీసుకుని ఆలయానికి చేరుకున్నారు.

గ్రామాల్లో పసక పండుగ

దహెగాం, జూన్ 30: మండల వ్యాప్తంగా గ్రామాల్లో పసక పండగను ఆదివారం ప్రజలు నిర్వహించారు. గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

జిల్లాలో 25.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఆసిఫాబాద్, జూన్ 30: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 23.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదు అయింది. జైనూరులో 57.2, కెరమెరిలో 52.6 లింగాపూర్‌లో 48.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సిర్పూర్(యూ)లో 27.4, ఆసిఫాబాద్‌లో 26, దహెగాంలో 21.8 పెంచికలపేటలో 20.2 రెబ్బెనలో 20, చింతలమానేపల్లిలో 19.8, కౌటాలలో 19.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

ఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు

ఆసిఫాబాద్, జూన్ 30: ఉఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు ఉంటుందని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. రాజ్‌కుమార్ ఏఆర్ కానిస్టేబుల్‌గా నియామకమై 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతంల్లో పని చేయడమే కాకుండా చిన్న రిమార్క్ లేకుండా అంచలంచెలులగా పదోన్నతులు పొందుతూ ఎస్సైగా పదవీ విరమరణ పొందడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లతో అవస్థలు


దహెగాంలో గుంతలమయమైన రోడ్డు

దహెగాం, జూన్ 30: మండలకేంద్రంలో గుంతల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అంతర్గత రోడ్లు చిన్నపాటి వర్షానికే అధ్వానంగా మారుతున్నాయి. ప్రధానంగా దహెగాం నుంచి లగ్గాం వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారిపై నీరునిలిచి ఇబ్బందులు పడు తున్నామని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి మండల కేంద్రంలోని రోడ్లపై నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వెయిటేజీ మార్కుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి


- హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఎండీ రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్, జూన్ 30: సింగరేణిలో అంతర్గతంగా నిర్వహించే ఉద్యోగ పరీక్షల్లో అండర్‌గ్రౌండ్ ఉద్యోగులకు వెయిటేజీ మార్కుల్లో ప్రాధాన్యవ ఇవ్వాలని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఎండీ రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సింగరేణి సీఎండీకి లేఖ రాశారు. ప్రస్తుత విధానంలో సంబంధిత పరీక్షల్లో అండర్‌గ్రౌండ్, సర్ఫేస్ ఉద్యోగులకు సమాన వెయిటేజీ మార్కులు ఇస్తున్నారన్నారు. దీనివల్ల సర్ఫేస్ ఉద్యోగులకు మేలు జరుగుతోందన్నారు. అలాకాకుండా అండర్‌గ్రౌండ్ కార్మికులకు ఎక్కువ మార్కులు వేసేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పదోన్నతుల్లో వారు సర్ఫేస్ ఉద్యోగులకంటే వెనకబడిపోతారని తెలిపారు. అలాగే సింగరేణిలో కార్మికుల సంఖ్య నానాటికి తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 1998లో లక్ష 16 వేల మంది కార్మికులుంటే నేడు 39 వేలకు తగ్గిపోయారన్నారు. అలాగే 2400 మంది అధికారులుంటే వారు తగ్గిపోలేదన్నారు. ఖాళీ అవగానే అధికారుల నియామకాలు వెంటనే జరుగుతున్నా యని చెప్పారు. కానీ కొత్త కార్మికులను తీసుకోవడం లేదన్నారు. కేవలం కారుణ్య నియామకాల ద్వారా 21 వేల మందిని మాత్రమే అవకాశం కల్పించారన్నారు. ఈ ఆరు నెలల కాలంలో 487 మంది కార్మికులు రిటైర్ అయ్యారని, మరో ఆరు నెలల్లో 500 మంది వరకు రిటైర్ అయ్యే అవకాశం ఉందన్నారు. కొత్త కార్మికులను నియమించకపోతే సంస్థకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో సంస్థ ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ జెండాలు పెట్టడం సరికాదు


రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిర్పూర్(యు), జూన్30: ప్రభుత్వ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జెండాలు పెట్టడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రభు త్వం తీరును నిరసిస్తూ ఆదివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, జడ్పీటీసీ కోవ అరుణ మా ట్లాడుతూ కేజీబీవీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మిని ఆహ్వానించలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొటోకాల్ పాటించకుండా వివక్ష చూపుతోందని చెప్పారు. కార్యక్రమంలో లింగాపూర్ జడ్పీటీసీ రుక్మాబాయి, కెరమెరి జడ్పీటీసీ ధ్రుపదబాయి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోడ్సం ధర్మారావ్, ఇంతీయాజ్‌లాల, నాయకులు ఆత్రం అనిల్, అర్క నాగోరావ్, సలాం రాజేశ్వర్, ఆత్రం రాజేశ్వర్, మేస్రాం భూపతి, ఆత్రం జాలీషా, ప్రహ్లద్, గేడాం లక్మణ్, డోంగ్రే సమాధాన్, సలీం, మహిళ నాయకులు ఆత్రం వీణబాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





అర్ధాంతరంగా నిలిచిపోయిన పాఠశాల గదుల నిర్మాణం



హమాలీవాడ ప్రభుత్వ పాఠశాలలో పనిచేయని బోర్‌వెల్

నత్తనడకన పాఠశాలల అభివృద్ధి పనులు

- మౌలిక వసతులు లేక అవస్థల్లో విద్యార్థులు
- 45 శాతం మాత్రమే పనులు పూర్తి
- నెల రోజుల్లో పూర్తవుతాయని అంచనా



పూర్తికాని టాయిలెట్ల నిర్మాణం

ఏసీసీ, జూన్ 30: ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను నియమించింది. వాటి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించింది. గతంలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులతో సంబంధం లేకుండా కొత్తగా చేపట్టే పనులకు నిధులు మంజూరు చేసింది. ప్రాథమిక పాఠశాలల నుంచి మొదలుకుని ఉన్నత పాఠశాలల వరకు అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను నియమించింది. పాఠశాలల నిర్వహణలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచి గ్రామ సమాఖ్యల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టడం, మధ్యాహ్న భోజనం నిర్వహణ కార్యక్రమాలు కమిటీలకు ప్రభుత్వం అప్పగించింది.

● జిల్లాలో అభివృద్ధి పనులు ఇలా...

జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో 739 ప్రభుత్వ, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 479 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.16.86 కోట్లు కేటాయించింది. వీటిలో 471 పాఠశాలల్లో తాగునీటి వసతికి రూ.4.72 కోట్లు, మైనర్ మరమ్మతుకు రూ.5.80 కోట్లు, పునరుద్దరణకు రూ.3.77 కోట్లు, విద్యుత్ పనులకు రూ.1.89 కోట్లు, బాలికల టాయిలెట్ల నిర్మాణానికి రూ.66 లక్షలు కేటాయించారు. ఈ పనులన్నింటిని అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జూన్ 12లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. 479 పాఠశాలల్లో పనులు ప్రారంభించగా ఇప్పటి వరకు 215 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఇంకా 264 పాఠశాలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంది. నెల రోజుల్లో అన్ని పాఠశా లల్లో చేపట్టిన పనులు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం పనుల్లో 45 శాతం పూర్తి కాగా కేటాయించిన నిధులలో 25 శాతం మాత్రమే వినియోగించారు.

● మౌలిక వసతులు లేక అవస్థల్లో విద్యార్థులు

పాఠశాలలు పునః ప్రారంభమై 18 రోజులు అవుతున్నా ఇంకా పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే కొత్తగా విద్యార్థులు ఎలా చేరుతారని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలల్లో పనుల పురోగతిపై దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించకపోతే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాట పట్టే అవకాశాలు లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు. పాఠశాలలకు ప్రహరీ లేక పశువులు, పందులు, రాత్రివేళల్లో మందు బాబులకు అడ్డాగా మారుతోంది. విద్యార్థులు కూర్చోవడానికి కనీసం బెంచీలు కూడా లేవు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మన ఊరు మన బడిలో చేపట్టిన పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. జిల్లా కేంద్రంలోని హమాలీవాడ ప్రాథమిక పాఠశాలలో కొద్ది నెలలుగా బోర్‌వెల్ పనిచేయక విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ ట్యాంకర్ వస్తేనే తాగేందుకు, వంటకు నీరు అందుబాటులోకి వస్తుంది. వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. గతంలో మన ఊరు మన బడిలో రెండు గదుల నిర్మాణం చేపట్టినప్పటికీ బిల్లులు రాక పిల్లర్లపై స్లాబ్ వేసి అర్ధాంతరంగా వదిలేశారు. నీటి వసతి లేక ఒక్కోసారి మధ్యాహ్న భోజనం వండలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు

- డీఈవో యాదయ్య

అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తాం. చాలా వరకు పనులు పూర్తయ్యాయి. కొన్ని చోట్ల పనులు వేగంగా సాగుతున్నాయి. త్వరలోనే పనులు పూర్తవుతాయి.

ఎన్నికలు నిర్వహించే వరకు పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మందమర్రిటౌన్, జూన్ 30: మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించే వరకు పోరాడాలని ఎన్నికల సాధన కమిటీ నాయకులు గుడికందుల రమేష్, శ్రీనాథ్‌చారి, సోనాల్‌శర్మ, భూబత్తుల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆదివారం పాత బస్టాండ్ పద్మశాలి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం తరహాలో ముందుకు వెళితే ఎన్నికలు జరగవచ్చని పేర్కొన్నారు. 1/70 చట్టంకు సంబంధించి న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎన్నికలు లేకపోవడంతో పట్టణాభివృద్ధి కుంటుపడిందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల కోసం న్యాయపరమైన పోరాటాలకు అందరు కలిసి రావాలన్నారు. అరుణ్, తిరుపతి, శర్మ, మూడారపు శేఖర్, పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

దండేపల్లి, జూన్ 30: శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని ఎస్సై భూమేష్ అన్నారు. ఆదివారం తెల్లవారుజామున పాతతహసీల్దార్ ఏరియాలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ద్వారా తనిఖీలు చేపట్టి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమచారం అందించాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, ధ్రువీకరణ పత్రాలు ఉండాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రేషనలైజేషన్ ప్రక్రియ ఆపాలి

ఏసీసీ, జూన్ 30 : అనధికార రేషనలైజేషన్ ఆపాలని టీపీయూఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగు తున్న ఎస్టీటీ బదిలీల్లో తక్కువ విద్యార్థులు ఉన్న బడుల్లో అన్ని ఎస్జీటీ ఖాళీలను చూపకుండా రాష్ట్ర అధికారులు అనధికార రేషనలైజేషన్ చేసి సగం ఖాళీలను మాత్రమే చూపుతున్నారన్నారు. అన్ని బడులు తెరిపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా అన్ని రకాల ఖాళీలు చూపి ఎస్జీజీ బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ బదిలీల వెబ్‌సైట్ హాక్ అవుతుందని, దీంతో ఆప్షన్స్ పెట్టుకోవడానికి సమయం సరిపోవడం లేదని, మరో రెండు రోజులు సమయం ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, జూన్ 30: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పలు వార్డుల్లో పర్యటించారు. మారమ్మవాడ, బేతాలవాడ, పెద్దవాడలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్లు, డ్రైనేజీల, రోడ్లు, నీటి సమస్యలున్నాయని తెలుపగా మున్సిపల్ అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లిని ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు చేశారు.

ఎమ్మెల్యేకు రైతుల వినతి

భీమారం: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి మంచిర్యాలకు వెళ్తుండగా మండల కేంద్రంలోని హైవే రోడ్డు వద్ద గొల్లవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు కలిసి వినతిపత్రం అందించారు. రైతులు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో పొలాలకు నీరు చేరకుండా ప్రాజెక్టు అధికారులు ఇబ్బందులు పెట్టడంతో రెండు తడులకు నీరం దకుండ వరి పంట ఎండిపోయిందని తెలిపారు. ఈసా రైనా పంట పొలాలకు నీరందించి ఆదుకునేలా అధికారులతో మాట్లాడాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రైతు భరోసాపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు, డైరెక్టర్లు

జైపూర్, జూన్ 30: జైపూర్‌లోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుభరోసా పథకంపై ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సురేఖ పీఏసీఎస్ డైరెక్టర్లను సలహాలు, సూచనలను అడిగారు. కొందరు డైరెక్టర్లు 10 ఎకరాల వరకు ఇవ్వాలని, ఇన్‌కంటాక్స్ కట్టేవారికి ఇవ్వవద్దని పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత ఎరువులు ఇచ్చేలా చూడాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌స్టన్, పీఏసీఎస్ అధ్యక్షుడు తిరుపతి, ఉపాధ్యక్షుడు సంతోషం, చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

చెన్నూరు: కిష్టంపేట రైతువేదికలో రైతు భరోసా విధి విధానాలపై జిల్లా వ్యవసాయాధికారి సురేఖ రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. డీఏవో రైతు భరోసాలో అర్హులైన రైతులు ఎవరో ఏ విధంగా వారిని గుర్తిస్తారో తెలియజేశారు. అలాగే రైతులకు పంటల విషయంలో ఏమైనా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ శృతి, పీఏసీఎస్ చైర్మన్ చల్లం రాంరెడ్డి, అధికారులు రైతులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టానికి కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఏసీసీ, జూన్ 30: పార్టీ పటిష్టానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్‌అధ్యక్షుడు పూదరి తిరుపతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. వార్డు కమిటీలను నియమించారు. మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు, వార్డుల ఇన్‌చార్జీలు , జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



మంచిర్యాల అర్బన్, జూన్ 30: మంచిర్యాల లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో 2024-25వ సంవత్సరానికి కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా పి.బాల్‌మోహన్, కార్యదర్శిగా కె.చంద్రమౌళి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు,మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఆర్.విజయ, ప్రోగ్రాం చైర్మన్‌గా వి.మధుసూదన్‌రెడ్డి, వాలెటి శ్రీనివాస్, ఆనంద్, చంద్రమోహన్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వి.వినయ్‌కుమార్, డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, కొత్త సురేందర్, రాజేశ్వర్‌రావు, ఎస్.సూర్యనారాయణ, డేగ బాబు పాల్గొన్నారు.